




# కరపత్రం

SINCE 2014

గురువారం మే 22 2025 | సంపుటి :0 | సంచిక :219 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

## మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయింది
## రాజీవ్ గాంధీ వర్ధంతి సభలో సీఎం రేవంత్

## దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ



మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పహల్గాం దాడి తర్వాత దేశం అంతా ముక్త కంఠంతో కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని.. కానీ పాకిస్తాన్ కు బుద్ధి చెప్పడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా మోదీ ప్రభుత్వం వెనకడుగు వేసిందని.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని విమర్శించారు.
బుధవారం (మే 21) రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా.. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు సీఎం రేవంత్. ఈ దేశానికి వన్నె తెచ్చిన నేత రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా కొనియాడారు. 18 ఏండ్లకే యువతకు ఓటు హక్కు కల్పించారని.. దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీకి సొంతమని అన్నారు. 2లో

- రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించడం, దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావడం వంటి ఘనతలు రాజీవ్ గాంధీకి సొంతమని కొనియాడారు.
- 1971 పాకిస్తాన్ యుద్ధంలో ఇందిరా గాంధీ చూపిన తెగువను ప్రస్తావించారు. పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేసి శాశ్వత గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు.
- ఇందిరా గాంధీకి ఉన్న తెగువ మోడీకి లేదని పోల్చారు.
- తీవ్రవాదంపై పోరాటం: తీవ్రవాదంపై పోరాడటం ప్రతి భారతీయుడి కర్తవ్యమని అన్నారు.
- పహల్గాం దాడి తర్వాత కేంద్రానికి అండగా నిలిచామని, క్యాండిల్ ర్యాలీలు నిర్వహించామని తెలిపారు.
- కిషన్ రెడ్డిపై విమర్శలు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచక్షణ కోల్పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని మండిపడ్డారు.

# అరేబియన్ సముద్రంలో వాయుగుండం

### తెలంగాణలో రాబోయే 5 రోజులు వర్షాలు


2లో

## మంత్రి ఉత్తమ్ హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్

కోదాడ: తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పలు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పరిశీలనకు హైదరాబాద్ నుంచి ఆయన బయల్దేరారు. ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వర్షం రావడంతో మేళ్లచెరువులో దిగాల్సిన హెలికాప్టర్.. కోదాడలోనే అత్యవసరంగా ల్యాండ్ అయింది. వాతావరణం అనుకూలించకపోవడంతో కోదాడలో దిగినట్లు మంత్రి సిబ్బంది తెలిపారు. అనంతరం రోడ్డుమార్గంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్‌కు బయల్దేరివెళ్లారు.



## మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి



ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు(70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. మిగతా 2లో

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావుకు షోకాజ్ నోటీసులు

మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావుకు మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్కా లాంబా షోకాజ్ నోటీసులు ఇచ్చారు.



హైదరాబాద్: తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావుకు మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్కా లాంబా షోకాజ్ నోటీసులు ఇచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడికి వ్యతిరేకంగా గాంధీ భవన్‌లోనే ధర్నా చేసినందుకు చర్యలు తీసుకున్నారు. వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

అసలేం జరిగిందంటే..

పార్టీ, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల సునీతారావు ఆధ్వర్యంలో మహిళా నేతలు గాంధీభవన్‌లోని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఛాంబర్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఎన్నికల సమయంలో మహిళా కాంగ్రెస్ తీవ్రంగా శ్రమించిందని.. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావొస్తున్నా పార్టీ, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల విషయంలో మహిళా కాంగ్రెస్‌కు అన్యాయం జరుగుతోందని ఆమె పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఎన్నిసార్లు కలిసినా ముఖ్యమంత్రిని కలవండి అని చెబుతున్నారని తెలిపారు.

## కాంగ్రెస్, భాజపా నాటకంలో భాగంగానే
## కేసీఆర్‌కు నోటీసులు: కేటీఆర్


మిగతా 2లో

- భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడంపై కేటీఆర్ స్పందించారు.
- ఎన్ని నోటీసులు ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని, చట్టాలు, న్యాయవ్యవస్థపై తమకు నమ్మకం ఉందని అన్నారు.
- కాంగ్రెస్, భాజపా ఉమ్మడి నాటకంలో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని ఆరోపించారు.
- ప్రజా సమస్యలు గాలికొదిలేసి ఇలాంటి పనులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

## హయత్‌నగర్‌లో రోడ్డు ప్రమాదం..
# ముగ్గురి దుర్మరణం

హైదరాబాద్ శివారు హయత్‌నగర్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది.


2లో




: మోదీ సర్కార్ ఇటీవలి కాలంలో పన్ను చెల్లింపుదారులకు సరళమైన, అనుకూలమైన పద్ధతులను అందుబాటులోకి తీసుకొస్తోంది. దీని ద్వారా తలెత్తే సమస్యల పరిష్కారం, నివారణకు ఇకపై ట్యాక్స్ పేయర్స్‌కి అవకాశం కల్పించాలని వారు భావిస్తున్నారు.


# అట్టహాసంగా సిపిఐ ఆరెకోడుతండా గ్రామ శాఖ మహాసభ

**– నూతన సిపిఐ శాఖ , మహిళా సమాఖ్య కమిటీలు ఏకగ్రీవ ఎన్నిక**

**కరపత్రం ప్రతినిధిఖమ్మం మే 21..**
ఖమ్మం రూరల్ మండలంలోని ఆరె కోడు తండాలో సిపిఐ గ్రామ శాఖ మహాసభను బుధవారం అటహాసంగా నిర్వహించారు. దీనికి సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు... గ్రామంలో సిపిఐ పార్టీని బలోపేతం చేస్తూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరవేయాలని శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం నూతన సిపిఐ గ్రామ శాఖ, మహిళ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ శాఖ కార్యదర్శిగా నునావత్ మల్సూర్, సహాయ కార్యదర్శిగా బానోతు శివ, భానోత్ బావ్ సింగ్, మహిళా కమిటీ శాఖ కార్యదర్శిగా బానోతు చిట్టెమ్మ ,సహాయ కార్యదర్శిగా గుగులోత్ శారద ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, అజ్మీర రామ్మూర్తి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు యడ్లపల్లి శంకరయ్య, బానోతు రాంకోటి , మాజీ ఎంపీపీ ఆరేంపుల సైదులు మండల సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ , సమితి సభ్యులు ఏలూరి భాస్కర్, వీరబాబు, బానోతు సీతారావ్ గుగులోతు హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు శుభాకాంక్షలు..

## RPV.ఫౌండర్. సయ్యద్ సాదిక్ అలి..



**కరపత్రం ప్రతినిధి ఖమ్మం మే 21..**
ఖమ్మం నగరానికి చెందిన పోట్ల రమేష్ మధు ల తనయ నేహా అభినవ్ ల వివాహ మహోత్సవ వేడుక ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్ ఏసీ ఫంక్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది.. ఈ వేడుకకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ తన సంస్థ బృందంతో కలిసి హాజరై నూతన వధూవరులు నేహా-అభినవ్ లను ఆయన ఆశీర్వదించారు.. నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన వారిలో జర్నలిస్ట్ జానీపాషా, గౌస్ తదితరులున్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS అమలు

**కరపత్రం ప్రతినిధి ఖమ్మం మే 21..**
**పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్**

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మే 22 నుండి 29 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని 38 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 6:30 వరకు సెక్షన్ 163 BNSS యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# మోహన్ లాల్ పుట్టినరోజు సందర్భంగా 'కన్నప్ప' నుంచి స్పెషల్ గ్లింప్స్

మలయాళంలో వరుసగా బ్లాక్ బస్టర్ హిట్లను అందుకుంటున్నారు సూపర్ స్టార్ మోహన్ లాల్. ఆయన నటిస్తున్న చిత్రాలన్నీ కూడా వరుసగా 200 కోట్ల వసూళ్లతో అదరగొడుతున్నాయి. ఆయన త్వరలోనే డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్, పాన్-ఇండియన్ క్రేజీ ప్రాజెక్ట్ 'కన్నప్ప'తో ఆడియెన్స్ ముందుకు రానున్నారు. మోహన్ లాల్ పుట్టిన రోజు (మే 21) సందర్భంగా కన్నప్ప నుంచి గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈ చిత్రం నుంచి అందరినీ ఆకట్టుకునే అప్డేట్‌ను వదిలారు.కన్నప్ప మేకర్లు మోహన్ లాల్ బర్త్ డే సందర్భంగా ఒక అద్భుతమైన గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో మోహన్ లాల్ స్క్రీన్ ప్రెజెన్స్, కనిపించిన తీరు అన్నీ అద్భుతంగా ఉన్నాయి. మోహన్ లాల్ ఈ చిత్రంతో మళ్లీ ఆడియెన్స్‌పై తన ముద్రను వేసేలా కనిపిస్తున్నారు. గూస్ బంప్స్ తెప్పించేలా ఈ గ్లింప్స్‌ను కట్ చేశారు. మోహన్‌లాల్ ఫ్యాన్స్‌ను మెప్పించేలా గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు.దైవిక శక్తితో ముడిపడి ఉన్న కిరాత అనే పాత్రను మోహన్‌లాల్ పోషించారు. కిరాత పాత్రలో మోహన్‌లాల్ ప్రెజెన్స్, యాక్టింగ్ అందరినీ ఆకట్టుకుంటుందనడంలో సందేహం లేదు. ప్రస్తుతం విష్ణు మంచు, కన్నప్ప టీం ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే యూఎస్ టూర్‌ను పూర్తి చేశారు. కన్నప్ప నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న సంగతి తెలిసిందే. క్యారెక్టర్ పోస్టర్‌లు, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.

# హయత్‌నగర్‌లో రోడ్డు ప్రమాదం.. ముగ్గురి దుర్మరణం

మొదటిపేజీ తరువాయి
హయత్‌నగర్: హైదరాబాద్ శివారు హయత్‌నగర్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. కుంట్లూరులో డీసీఎం, కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి . ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు మృతి చెందారు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి.
మృతులను కుంట్లూరుకు చెందిన పిన్నింటి చంద్రసేనారెడ్డి (24), చుంచు త్రినాథ్ రెడ్డి (24), చుంచు వర్షిత్ రెడ్డి (23)గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన అలిమేటి పవన్ కల్యాణ్ రెడ్డిని చికిత్స నిమిత్తం హయత్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# ITR-U ట్యాక్స్ ఫారం నోటిపై.. ఇక తప్పులు సరిచేసుకోవటానికి 4 ఏళ్ల గడువు..

మొదటిపేజీ తరువాయి
ఇందులో భాగంగా ఆదాయపు పన్ను సంస్థ నేడు అప్ డేటెడ్ రిటర్న్ ఫారమ్ ఐటీఆర్-యు ని అధికారికంగా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించింది. దీని కింద పన్ను చెల్లింపుదారులు గతంలో దాఖలు చేసిన తమ పన్ను ఫారమ్ లో తప్పులు లేదా లోపాలను సరిచేసుకోవటానికి అవకాశం కల్పించబడుతుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫైనాన్స్ చట్టం 2025లో చేపట్టిన మార్పులకు అనుగుణంగా ఇది తీసుకురాబడింది.
గతంలో పన్ను చెల్లింపుదారులు గడచిన 24 నెలల కాలం అంటే రెండేళ్లలో ఫైల్ చేసిన తమ పన్ను రిటర్న్లు మాత్రమే తప్పులు సరిచేసుకోవటానికి అనుమతించబడేవారు. అయితే ప్రస్తుతం కొత్త చట్టంలో తెచ్చిన మార్పుల కింద వారికి ఈ గడువు 48 నెలలకు పొడిగించబడింది. అంటే ఎవరైనా ట్యాక్స్ పేయర్ గడచిన 4 ఏళ్ల కాలానికి చెందిన ఏదైనా తన రిటర్న్ లో ఆదాయం చూపటం మిస్ అయినా లేక తప్పులు చేసినా వాటిని ఐటీఆర్-యు ఫారం కింద మార్పులు చేసి తిరిగి సబ్మిట్ చేయవచ్చు.
ఏఏ కారణాల కింద ITR-U దాఖలు అనుమతిస్తారు..?
గతంలో అసలు రిటర్న్ దాఖలు చేయకపోవటం
ఆదాయాన్ని తప్పుగా చూపటం
ఆదాయాన్ని తప్పుడు విభాగాల కింద పొందుపరచటం
క్యారీ ఫార్వర్డ్ నష్టాల తగ్గింపు
డిప్రీషియేషన్ తక్కువగా చూపటం
115 JB/115JCసెక్షన్ల కింద పన్ను క్రెడిట్ తగ్గింపులు
తప్పుడు ట్యాక్స్ రేటు సెలెక్ట్ చేయటం
రిటర్న్ దాఖలు తర్వాత పొందిన ఆదాయం చూపటం కోసం
రిటర్న్ ఆలస్యానికి పన్ను జరిమానాలు..
అసెస్మెంట్ సంవత్సరం ముగిసిన ఏడాది తర్వాత ఐటీఆర్-యు దాఖలులో పన్ను బకాయి మొత్తంపై 25 శాతం పెనాల్టీ విధించబడుతుంది
12 నెలల నుంచి 24 నెలల కాలానికి ఆదాయంపై రిటర్న్ కి 50 శాతం జరిమానా.
24 నెలల నుంచి 36 నెలల నవీకరించబడిన రిటర్న్ దాఖలుపై 60 శాతం అదనపు పన్ను వర్తింపు.
36 నెలల నుంచి 48 నెలల మధ్య చేసిన దాఖలుపై 70 శాతం అదనపు పన్ను విధించబడుతుంది.
గడచిన మూడేళ్లలో ఇలా తర్వాత నవీకరించిన రిటర్న్లు నుంచి ప్రభుత్వానికి ఏకంగా 8వేల 500 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చింది. ఈ కాలంలో దాదాపు 90 లక్షల రిటర్న్లు వచ్చాయి. ప్రస్తుతం గడువు నాలుగేళ్ల వెనకటి రిటర్న్లు కూడా సరిచేసేందుకు అవకాశం కల్పించటంతో ప్రభుత్వ ఖజానాకు ఈ ఆదాయం మరింతగా పెరగవచ్చని తెలుస్తోంది.

# అరేబియన్ సముద్రంలో వాయుగుండం

మొదటిపేజీ తరువాయి
ఎండాకాలమా.. వానాకాలమా.. అర్థం కాని పరిస్థితుల్లోకి మారింది వాతావరణం. మండే ఎండల టైంలో.. వర్షాలు పడుతున్నాయి. ఇప్పుడు మరో బ్రేకింగ్ వెదర్ రిపోర్ట్ వచ్చేసింది. బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడనుంది. ప్రస్తుతం ద్రోణి కొనసాగుతుండగా.. రాబోయే 12 గంటల్లో అది అల్పపీడనంగా మారనుందని వాతావరణ శాఖ ప్రకటించింది. అంటే 2025, మే 21వ తేదీ అర్ధరాత్రికి సముద్రంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది రాబోయే 36 గంటల్లో.. అంటే 2025, మే 22వ తేదీ అర్ధరాత్రికి వాయుగుండంగా మారనున్నట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ ప్రకటించింది.
బంగాఖాతంలో ఏర్పడే వాయుగుండం వల్ల రాబోయే ఐదు రోజులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలు పడనున్నాయి. ఇక తెలంగాణలోనూ రాబోయే ఐదు రోజులు.. అంటే మే 26వ తేదీ వరకు వర్షాలు పడనున్నట్లు స్పష్టం చేసింది వెదర్ రిపోర్ట్. ఈ వర్షాలు ఈదురుగాలులతో ఉంటాయని.. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు ఉంటాయని వెల్లడించింది వాతావరణ శాఖ. తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈ వర్షాలు పడతాయని.. ఇప్పటికే కోదాడ, సూర్యాపేట, హుజూర్ నగర్ ఏరియాల్లో వర్షాలు పడుతున్నట్లు స్పష్టం చేసింది వాతావరణ శాఖ.
తెలంగాణలోని పశ్చిమ, తూర్పు జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని.. మొత్తం 15 జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడతాయని కూడా హెచ్చరించింది వాతావరణ శాఖ. నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ, గద్వాల్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్ బాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని ప్రకటించింది వాతావరణ శాఖ.

# కాంగ్రెస్, భాజపా నాటకంలో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
నల్గొండ: నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడంపై ఆయన స్పందించారు. చట్టాలు, న్యాయవ్యవస్థపై తమకు నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్, భాజపా ఉమ్మడి నాటకంలో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. ప్రజా సమస్యలు గాలికొదిలి ఇలాంటి పనులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దిక్కుతోచని పరిస్థితుల్లోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని విమర్శించారు. ప్రజాపాలన.. కమీషన్ల పాలనగా మారిందని ఆరోపించారు.
"ఎన్ని నోటీసులు ఇచ్చినా అవన్నీ దూదిపింజల్లా ఎగిరిపోతాయి. న్యాయం, ధర్మం గెలుస్తాయి.. నిజాయతీ ఎప్పటికీ ఓడిపోదు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి చనిపోతే ఇంకా మృతదేహాలు బయటకు తీయలేదు. నల్గొండలో సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలింది.. ఇప్పటికీ చర్యల్లేవు. ఆరు గ్యారంటీలు అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది. రూ.4 వేల పింఛన్ల మాట ఏమైంది" అని కేటీఆర్ ప్రశ్నించారు.

# మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయింది.. రాజీవ్ గాంధీ వర్ధంతి సభలో సీఎం రేవంత్



మొదటిపేజీ తరువాయి
**ఇందిరా గాంధీకి ఉన్న తెగువ మోదీకి లేదు:**
1971 పాకిస్తాన్ పై ఇందిరా గాంధీ యుద్ధం చేసి బలమైన గుణపాఠం చెప్పారని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. పాక్ ను రెండు ముక్కలు చేసి శాస్వత గుణపాఠం చెప్పారని అన్నారు. భారత్ పై తీవ్ర వాద ముసుగులో దాడి జరిగితే ఇందిరాగాంధీ తెగువ గుర్తు చేసుకొస్తుందని అన్నారు. దాదాపు 54 ఏండ్ల తర్వాత కూడా ఉక్కు మహిళ తెగువను ప్రపంచం గుర్తు చేసుకుంటుందని అన్నారు.
**గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారు:**
తీవ్రవాదంపై పోరాడటం ప్రతి భారతీయుడి కర్తవ్యమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ కేంద్రానికి అండగా నిలిచామని.. క్యాండిల్ ర్యాలీతో తెలంగాణలో కేంద్రానికి మద్ధతుగా ర్యాలీ చేశామని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా కంగ్రెస్ తో పాటు ప్రజలందరూ అండగా ఉన్నప్పటికీ.. ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయి వచ్చిన అవకాశాన్ని మోదీ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని విమర్శించారు.
పాకిస్తాన్ విషయంలో అమెరికాకు లొంగిపోయి వెనకడుగు వేసిన మోదీ.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచక్షణ కోల్పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. మొట్టమొదట కేంద్రానికి అండగా నలిచింది తెలంణ ప్రభుత్వమని. క్యాండిల్ ర్యాలీ తీసి కేంద్రానికి, బలగాలకు అండగా నిలిచామని అన్నారు. ఆ రోజు తాము చేసిన దానికి అభినందించడానికి నోరు కూడా రాలేదని విమర్శించారు.
మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం అసువులు బాసారని, రాజీవ్ విగ్రహంపై సంకుచిత ఆలోచనతో విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ రోజు దేశం అంతా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. దేశ ప్రజల హక్కులను, స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి అండగా నిలబడతామని ఈ సందర్భంగా సీఎం చెప్పారు.

# మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి

మొదటిపేజీ తరువాయి
బీజాపూర్, చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ.1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు.
**నక్సలిజం నిర్మూలనలో ఇదో మైలురాయి: అమిత్ షా**
"నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. భద్రతా దళాలకు అభినందనలు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది" అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు.
**గణపతి తర్వాత పార్టీ పగ్గాలు**
ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసింహ అని మారు పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.
**ఎంటెక్ టు నక్సలిజం**
కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు.
**అలిపిరి దాడిలో ప్రధాన సూత్రధారి కేశవరావు..**
మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్ధాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74 మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
గురువారం మే 22 2025

# రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలకు హాజరు కావాలి

**– ఇబ్రహీంపట్నం ఎంపిడిఓ సాంబారి చంద్రశేఖర్**

**గాజెంగి మహేశ్వర్, మెటుపల్లి కరపత్రం ప్రతినిధి**

రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఇబ్రహీంపట్నం ఎంపిడిఓ సాంబారి చంద్రశేఖర్ అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల పరిధిలో గ్రామాల యువకులు రాజీవ్ యువ వికాసం పథకం 2024-25 సంవత్సరం నకు గాను కేటాయించబడిన బ్యాంకు అనుసంధాన స్వయం ఉపాధి పథకాలకు వ్యక్తిగత రుణాల కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు 22 నుండి 27 వరకు ఉదయం 10 గంటల నుండి తెలిపిన




తేదీల ప్రకారం కార్పోరేషన్ వారిగా ఇబ్రహింపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించి లబ్దిదారుల ఎంపిక చేయబడునని ఇబ్రహింపట్నం ఎంపిడిఓ సాంబరి చంద్రశేఖర్ బుధవారం తెలిపారు.ఎస్సి కార్పోరేషన్, ఈబిసి, మైనారిటీ,



మరియు క్రిస్టియన్ మైనారిటీ,ఎస్ సి కార్పోరేషన్ ఇంటర్వ్యూలు తేది 22,23 న,బిసి కార్పోరేషన్ 24,27 తేదీలలో ఇంటర్వ్యూలు జరుగునని, లబ్దిదారులు ఆన్లైన్ దరఖాస్తు ఫారం,ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్, కుల ధృవీకరణ పత్రము,ఆదాయ ధృవీకరణ పత్రము,బ్యాంక్ ఖాతా,రెండు ఫోటోలు,పాన్ కార్డ్ తో మండల పరిషత్ కార్యలయం కు హాజరు కావాలని ఎంపిడిఓ సాంబారి చంద్రశేఖర్ సూచించారు.

# ఉత్తమ ఎస్.హెచ్.ఓ గా ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్

**గాజెంగి మహేశ్వర్, మెటుపల్లి కరపత్రం ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో 10 పోలీస్ స్టేషన్లు ఎస్.హెచ్.ఓ లుగా ఎంపిక కాగా అందులో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ఉత్తమ ఎస్.హెచ్.ఓ గా ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ ఎంపికయ్యారు. క్యూఆర్ కోడ్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో ఉత్తమ ప్రతిభ కనబరచగా ఈ ఎంపిక జరిగినట్లు ఎస్ఐ తెలిపారు. తెలంగాణ డిజిపి డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా బుధవారం ఎస్ఐ అనిల్ బెస్ట్ ఎస్.హెచ్.ఓ గా అవార్డును, క్యాష్ రివార్డును డిజిపి చేతుల మీదుగా హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో అందుకున్నారు.ఎస్ ఐ అనిల్ ను పలువురు అభినందించారు.



డిజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్ ఐ అనీల్

# మహోన్నత దార్శనికుడు రాజీవ్ గాంధీ

**– నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్...**

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

మహోన్నత దార్శనికుడు రాజీవ్ గాంధీ అని నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విపుల్ గౌడ్ మాట్లాడుతూ, పిన్నవయసులో భారతదేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి టెలి కమ్యూనికేషన్స్ విప్లవంతో దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని ఆయన అన్నారు.ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి ఆ రంగంలో విప్లవాత్మక మార్పులు చేసిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని అన్నారు.ఐటి రంగంలో భారత్ సాధిస్తున్న అభివృద్ధి ఆయన కృషివల్లే




సాధ్యమైందని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి రాజీవ్ గాంధీ సమ సమాజ స్థాపన కోసం కృషి చేశారని ఆయన అన్నారు.ఆధునిక భావాలు కలిగిన వ్యక్తిగా అంతర్జాతీయంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం లో సుస్థిర స్థానాన్ని రాజీవ్ గాంధీ సంపాదించుకున్నారని,టెలి కమ్యూనికేషన్స్ రక్షణ వాణిజ్య విమానయాన సంస్థలలో దిగుమతి విధానాలను సంస్కరించడంతో పాటు ఆర్థిక వ్యవస్థలో అధిక విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం,పరిశ్రమలను ఆధునికరించడంలో ఆయన కృషి చేయడంతో నేడు భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో పెద్ద ఆర్థిక వ్యవస్థలు ఒకటిగా నిలిచిందని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ హత్య నుండి నేటి పహల్గాం ఉగ్రదాడి వరకు భారతదేశంలో ఉగ్రముకలు దాడి చేస్తున్నాయని ఉగ్రవాదం వల్ల ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలు పీడించబడుతున్నాయని ఉగ్రవాదం నశించిన రోజు ప్రపంచం శాంతియుతంగా స్వేచ్ఛావాయులు పీలుస్తుందని తెలిపారు.రాజీవ్ గాంధీ వర్ధంతి రోజును ఉగ్రవాద నిరోధక దివాస్ గా జరుపుకుంటూ రాజీవ్ గాంధీకి, పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన భారతీయ పౌరులకు ఘనంగా నివాళులర్పిస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనుపాల్ కిరణ్,జిల్లా ప్రధాన కార్యదర్శిలుఆదిత్య పాటిల్,నరేందర్ గౌడ్,రషీద్,రూరల్ అసెంబ్లీ అధ్యక్షుడు మహీందర్,పట్టణ ఉపాధ్యక్షులు శుభం,అర్మూర్ సృజన్,నాయీమ్,యూత్ కాంగ్రెస్ నాయకులు నాయీమ్,అక్రమ్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా రాజీవ్ గాంధీ

**– మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి...**

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా రాజీవ్ గాంధీ నిలిచిపోతారని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు.భారత రత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నగరంలోని కాంగ్రెస్ భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.వినాయక్ నగర లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,యువతను 18 ఏళ్ల వయసులో ఓటు హక్కు కల్పించి యువతను రాజకీయాలలో చురుగ్గా పాల్గొనేలా చేసిన సంస్కరణకర్త అని,ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన పాలనదక్షులు అని తెలిపారవు. జాతీయ విద్య విధానం అమలు చేసి



దేశాన్ని ముందుకు నడిపిన విద్యావేత్త అని కొనియాడారు.40ఏళ్ల వయసులోనే దేశానికి ప్రధాని అయిన గొప్ప నేత అని,దేశ మొదటి ప్రధాని నెహ్రూ మనుమడిల,ఏకైక మహిళ ప్రధాని ఇందిరా గాంధీ పెద్ద కుమారుడిగా గొప్ప పేరు ఆయనకు ఉందని అన్నారు.అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి ఐదేళ్ల పాటు ఆయన సేవలు అందిస్తూ అభివృద్ధి చేశారు అని అన్నారు. ప్రతిపక్ష నేత అటల్ బిహారి వాజ్పేయ్ ఆరోగ్యం కోసం యుద్ధ ప్రాతిపదికన ఆర్థిక "సహాయం మంజూరు చేసిన చరిత్ర రాజీవ్ గాంధీదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్,డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,మాజీ పిసిసి కార్యదర్శి రామ్ భూపాల్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు గోపి,రాష్ట్ర ఎన్ఎస్యూఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,మాజీ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,జిల్లా ఫిషర్మాన్ అధ్యక్షులు శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసా,పోల ఉష,పుప్పాల విజయ,సుభాష్ జాదవ్,సలీం,అవిన్,సంగెం సాయిలు,యెండల కిషన్,నికిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి ఘన నివాళ్లి

**మహేందర్ కూరపాటి, కరపత్రం ప్రతినిధి**



భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార, ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, భారతదేశ మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి 34వ వర్ధంతి సందర్భంగాబుధవారం సైట్ -2 లోని బొరబండ కార్పొరేటర్ క్యాంప్ కార్యాలయంలో రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి, పులతొ నివాళులర్పించిన కార్పొరేటర్ బొరబండ & మజి డిప్యూటి మెయర్, GHMC బాబా ఫసియుద్దీన్ గారి సతిమని హబీబా సుల్తాన.
ఈ కార్యక్రమంలో చెట్టి దేవెందర్ సంతోశ్, ఖలీల్, మున్న, కృష్ణ, రషీద్, వెంకట లక్ష్మి, జరీనా, అన్సర్ హిదయత్, కవిత, షన్ను, రవి టాగోర్,
పాల్గొన్నారు.

## ఓ ప్రభుత్వమా మాపై కక్ష సాధింపు చర్య మానేయండి



**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిది**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు.గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లించి స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు ఇప్పటికే అనేకమంది సర్పంచులు అప్పులు చేసి వడ్డీలకు డబ్బులు ఇచ్చిన డబ్బులు చెల్లించినందుకు వారితో వేధింపులు భరించలేక అనేకమంది సర్పంచులు సూసైడ్ చేసుకున్నారు కొంతమంది సర్పంచులు మరణించడం జరిగింది ఇంకా సర్పంచుల కుటుంబాలు అప్పుల బాధతో చిన్న బిన్నమవుతున్నవి కావున సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కోరుచున్నాననీ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య కార్యదర్శి కేశ బోయిన మల్లయ్య మెడబోయిన గణేష్ పద్మా రరెడ్డి బీరప్ప రవి పాల్గొన్నారు

## ఏకపక్షంగా ఎన్ కౌంటర్లు

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిది**

ఛత్తీస్ ఘడ్ లో సిపిఐ మావోయిస్టు ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు తో సహా మరో 27 మంది మావోయిస్టులను ఎన్ కౌంటర్ చేయడం పట్ల సిపిఐ తీవ్రంగా ఖండిస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శాంతి చర్చలకు సిద్ధమేనని మావోయిస్టులు ప్రకటించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ఏకపక్షంగా ఎన్ కౌంటర్లు చేయడం అప్రజాస్వామికమని ఆయన పేర్కొన్నారు. సమాజంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాస్వామిక వాదులు, అభ్యుదయ వాదులు, మేధావులు రచయితలు తక్షణమే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరుతున్నప్పటికీ కేంద్రం మొండివైఖరి ప్రదర్శించడాన్నీ తీవ్రంగా ఖండించారు. ఎలాంటి సమస్యకైనా చర్చల ద్వారానే సమస్యకు పరిష్కారం లభిస్తుందని చరిత్ర రుజువు చేస్తుందని కూనంనేని అన్నారు. తక్షణమే ఆపరేషన్ కగారు నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతిని నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన కోరారు.

## Cmrf చెక్కులను పంపిణి చేసిన కార్పొరేటర్ CN రెడ్డి

**మహేందర్ కూరపాటి, కరపత్రం ప్రతినిధి**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ రిజ్వానా సుల్తానా 60 వేలు, శ్రీరామ్ నగర్ కు చెందిన షైక్ సల్మాన్ 60 వేలు, వెంగల్ రావ్ డివిజన్ కు చెందిన మలిక బాను 60 వేలు మరియు మహాత్మా నగర్ కు చెందిన రాములు కి LOC 2లక్షల 50వేలు సంబందించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కలను బుధవారం రోజున రహమత్ నగర్ కార్పొరేట్ కార్యాలయంలో కార్పొరేటర్ CN రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు..
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం అన్నారు...
ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

## అన్ని సౌకర్యాలతో కూరగాయల మార్కెట్ పనులు ప్రారంభం...

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

పెద్దపల్లి పట్టణంలోని జండా చౌరస్తా వద్ద గల కూరగాయల మార్కెట్ ను అన్ని సౌకర్యాలతో త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.బుధవారం రోజున ఉదయం జెండా చౌరస్తా వద్ద గల కూరగాయల మార్కెట్ ను మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మరియు మున్సిపల్ అధికారులు అలాగే హూల్ సెల్ మరియు రిటైల్ దుకాణ యజమానులతో సమావేశమై పనులకు సంబంధించిన మ్యాప్ ను పరిశీలించడం జరిగింది. అనంతరం మార్కెట్ మొత్తం గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు స్థానిక నాయకులతో కలిసి కలియ తిరిగారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..నాలుగు కోట్ల ఇరవై లక్షల రూపాయలతో నూతన కూరగాయల మార్కెట్ నిర్మించడం జరుగుతుంది అని కూరగాయల మార్కెట్ లోని హెూల్ సెల్, రిటైల్, మటన్, చికెన్ మరియు చేపల వ్యాపారస్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నూతన అన్ని సౌకర్యాలతో నూతన మార్కెట్ నిర్మిస్తామని అందుకు సంబంధించిన టెండర్ కూడా 15 నుండి 20 రోజులోపల పిలవడం జరుగుతుందని అన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారులు వినయ్, కిరణ్, మున్సిపల్ సిబ్బంది మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పేదలతో కష్టం చేయించుకుని కానరాని అధికారులు..

- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ లను కుట్టించి తీసుకెళ్లారు
- యాడాది దాటుతున్న డబ్బులు ఇవ్వడం మరిచారు
- తమకు న్యాయం చేయాలంటూ బాధితులు కోరుతున్నారు

**కరపత్రం ప్రతినిధి అందోలు**

రెక్కడితే కానీ డొక్కాడని పరిస్థితి ఈ కష్టజీవుల పరిస్థితులు వీరివి.. పిల్లలు కుట్టు మిషన్ పెట్టుకుని జీవనం కొనసాగిస్తుంటారు. మిషన్ నడిస్తేనే కుటుంబ పోషణ సజావుగా కొనసాగుతుంది. ఇది ఎక్కడో కాదు సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం తాలెల్మ గ్రామంలో. అయితే గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు సంబంధించిన ఏకరూప దుస్తులను అధికారులు వారికి సంబంధించిన వారితో



బేరం కుదిరించుకుని ఆ గ్రామ మహిళలకు అప్పగించడం జరిగింది. వాళ్లు స్కూలు ప్రారంభమయ్యే సమయానికి ఆ బట్టలకు కావలసిన సామాగ్రి సొంతగా కొనుక్కొని కష్టపడి కుట్టి అందించారు. కానీ ఏడాది గడిచి పోతున్నా అధికారుల నిర్లక్ష్యమా లేక దళారుల చేతివాటమా ఏదో తెలియదు కానీ ఆ పేద మహిళలకు గత సంవత్సరం రావలసిన డబ్బులు మాత్రం ఇప్పటివరకు అందకపోవడం బాధాకరమని చెప్పక తప్పదు. ఇదిలా ఉంటే సదరు అధికారులు వాళ్ల సొంత అవసరాలకు డబ్బులు వాడుకొని గ్రామ మహిళలను మోసం చేయడం సరికాదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వెంటనే వారి డబ్బులు వారికి అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఎలాంటిదళారీ వ్యవస్థ లేకుండా వారి పనికి తగిన గిట్టుబాటు ధర కల్పించి ఇవ్వాలని, అలాగే ఈ ఒక్క గ్రామంలోనే కాదు మండల వ్యాప్తంగా ఇలాంటి పరిస్థితులే ఉన్నాయని సదురు గృహనులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తమకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని బాధిత మహిళలు అధికారులను కోరుతున్నారు.

# భారత దేశానికి రాజీవ్ గాంధీ సేవలు ఆదర్శనీయం - పెద్ది కుమార్

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట మే 21**

ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.
పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు.సైన్స్ ని ప్రోత్సహించారు., టెలీకాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారు.శాంతి, ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారు. ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారు.ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు.రాజీవ్ గాంధీ



పంజాబ్ ఒప్పందం, ఇండియా శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారు అన్నారు.ఈ కార్యక్రమలో:- ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల రామకృష్ణ,కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, మారపెల్లి ప్రశాంత్, పెద్ది శివకుమార్, మీస రాజయ్య, గురుకుంట్ల స్వామి, మ్యాదద తిరుపతి రెడ్డి, భోగం సాయిరాం, మూడెత్తుల మల్లేశం, సింగిరెడ్డి గోపాలరెడ్డి, కారింగుల రాజేందర్, గుండారపు సాయి, గొడిశాల పరమేశ్వర్, బొమ్మ శ్రీనివాస్,గొడుగు మానస, గూడేపు ఓదెలు, అరే రమేష్, తాడెం దిలీప్, మహమ్మద్ అజ్గర్ పాషా, రెడ్డి సారంగం, గైకోటి రాజు, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ పోలీస్ స్టేషన్ గా అంతర్గాం పోలీస్ స్టేషన్:

- డిజిపి చేతుల మీదుగా అవార్డు అందుకున్న అంతర్గాం ఎస్సై బి.వెంకటస్వామి:
- రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్, సిటీజన్ ఫీడ్ బ్యాక్ లో టాప్ 10 లో అంతర్గాం పోలీస్ స్టేషన్ కు 3 స్థానం:
- మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్ ఐ వెంకట్:


**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్ సిటీజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా పోలీస్ స్టేషన్ ల వారిగా టాప్ 10 ఎంపిక లో అంతర్గాం పోలీస్ స్టేషన్ కు మూడవ స్థానం లభించింది.ప్రజలకు, బాధితులకు మెరుగైన సేవలను అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ స్టేషన్లలో ని సిబ్బంది,ప్రజలేమనుకుంటున్నారు ?...పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ, సేవలు లభిస్తున్నాయా, ఫిర్యాదుదారులతో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు ?అనే విషయాలు తెలుసుకోవడం కోసం ఓ క్యూఆర్ కోడ్‌ను రూపొందించారు. క్యూఆర్ కోడ్ %ఉ% సి ఎఫ్ సి ద్వారా పోలీసు సేవలపై ప్రజల నుండి వచ్చిన మొత్తం అభిప్రాయాల ఆధారంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిజిపి ఆదేశాల మేరకు టాప్ 10 యూనిట్ లను ఎంపిక చేయడం జరిగింది.అందులో యూనిట్ ల వారిగా రామగుండం పోలీస్ కమీషనరేట్ మూడవ స్థానం సాధించడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్, సిటీజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా పోలీస్ స్టేషన్ ల వారిగా టాప్ 10 ఎంపికలో పెద్దపల్లి జోన్ అంతర్గం పోలీస్ స్టేషన్ మూడవ స్థానం సాధించడం అవార్డు లను డిజిపి జితేందర్ చేతుల మీదుగా కమీషనరేట్ తరుపున మంచిర్యాల డీసీపీ భాస్కర్





ఐపిఎస్ అంతర్గాం ఎస్ఐ వెంకట్ లు అందుకోవడం జరిగింది.సమాజానికి వారు వారి అంకితభావంతో కూడిన అమూల్యమైన సేవ అందిచడం ,పోలీసులు ప్రజలకు సేవలను మెరుగుపరచడానికి వీలు కల్పించింది అని, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందడానికి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీస్ మీకోసమే ఉన్నదనే భరోసా నమ్మకం కల్పిస్తూ విధులు నిర్వహిస్తూన్న పోలీస్ అధికారులను, సిబ్బంది నీ రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.
కాగా అంతర్గాం మండలం లో ఎస్ ఐ వెంకట్ నేరస్థులకు సింహ స్వప్నం లా... నేరస్థులకు తమ ప్రవర్తన మార్చుకోవాలని కౌన్సిలింగ్ చేస్తూ, ప్రతి గ్రామం లో సీసీ కెమెరాలు ఆవశ్యకత గురించి అవగాహన కల్పిస్తూ, యువత చెడు మార్గంలో నడవకుండా క్రీడలకు తన వంతు ప్రోత్సాహం




అందిస్తూ అంతర్గాం మండలంలో తనదైన ముద్ర వేసుకున్నారు. విద్యుత్ మోటార్ల దొంగలను, ఇసుక దంపులు, అక్రమ రవాణా, గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠా గుట్టురట్టు చేయడంలో, లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయడంలో తన మార్క్ ను చూపించారు.మరింత బాధ్యత పెరిగింది రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్, సిటీజన్ ఫీడ్ బ్యాక్ లో టాప్ 10 లో అంతర్గాం పోలీస్ స్టేషన్ కు 3 స్థానం రావడం తో ఎస్ ఐ బి వెంకట్ అంతర్గాం మండల ప్రజలకు శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలిపారు.ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, ముమ్ముందు మరింత అంకిత భావంతో తన విధులు నిర్వర్తిస్తమని వారు తెలిపారు. కాగా రాష్ట్ర స్థాయి లో అంతర్గాం పోలీస్ స్టేషన్ కు మూడవ స్థానం రావడం పట్ల ఎస్ ఐ వెంకట్ కు తమ సిబ్బంది, అంతర్గాం మండల ప్రజా ప్రతినిధులు, ప్రజలు, పలువురు నాయకులు ,శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభ వార్త

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

జూన్ 2025 నుండి కరీంనగర్ రైల్వే స్టేషన్ కు వచ్చే రైళ్ల వివరాలు..

1) కాకినాడ పోర్టు టు నిజామాబాద్ వయా కరీంనగర్ వీక్లీ.
2) కరీంనగర్ టు సికింద్రాబాద్ వయా కాజిపేట్ (మానేరు ప్రతిరోజు.
3) ఆదిలాబాద్ టు తిరుపతి వయా కరీంనగర్ కృష్ణ ఎక్స్ప్రెస్ డైలీ.
4) విశాఖ టు ముంబై వయా కరీంనగర్ డైలీ.
5) కరీంనగర్ టు కాశి రాజరాజేశ్వర ఎక్స్ప్రెస్ వీక్లీ.
6)కాకినాడ టు మన్మాడ్ వయా కరీంనగర్ షిరిడి ఎక్స్ప్రెస్ డైలీ.
7) కరీంనగర్ టు తిరుపతి డైలీ.
8)నాందేడ్ టు విజయవాడ వయా కరీంనగర్ ఫాస్ట్ ప్యాసింజర్ డైలీ..
9) కాగజ్ నగర్ టు బోధన్ వయా కరీంనగర్ ప్యాసింజర్ డైలీ,
10)కాజిపేట్ టు దాదర్ వయా కరీంనగర్ డైలీ.
11) నిజామాబాద్ టు భద్రాద్రి కొత్తగూడెం వయా కరీంనగర్ ప్యాసింజర్ డైలీ.
12) నిజామాబాద్ టు తిరువన్నమలై వయా కరీంనగర్ (అరుణాచలం ఎక్స్ప్రెస్) వీక్లీ నడువనున్నాయి

# రామగుండం ఏరియా - 1లో క్వార్టర్ కౌన్సిలింగ్




**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

రామగుండం 1,2,3 ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు నాన్ ఆప్టేడ్ క్వార్టర్ కౌన్సిలింగ్ ఆర్.సి.ఓ.ఏ క్లబ్ లో క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్జి 1 యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్ హాజరయి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ లో డి, టి-2 టైప్ క్వార్టర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. క్వార్టర్ లను అర్హత మరియు గ్రేడ్, పదవిని బట్టి క్వార్టర్లను ఇవ్వటం జరిగింది. మెత్తం 239 క్వార్టర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. క్వార్టర్ కౌన్సిలింగ్ ను పూర్తి పారదర్శకంగా అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎఐటియుసి వైస్ ప్రసిడెంట్ మహేష్, సీనియర్ పర్సనల్ అధికారి శ్రావణ్ కుమార్, హనుమంత రావు, సంక్షేమ అధికారులు రవీందర్, ఇక్బాల్ షరీఫ్, గణేష్, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్, అన్వేష్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టిపిసి ప్లాంట్ లో ప్రమాదం





- ఇద్దరు కాంటాక్ట్ కార్మికులకు తీవ్ర గాయాలు
- మెరుగని చికిత్స కోసం ఒకరిని హైదరాబాద్ కు తరలింపు

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

ఎన్టిపిసి రామగుండం ప్రాజెక్టులో జరిగిన ప్రమాదంలో ఇద్దరు కాంట్రాక్ట్ కార్మికులకు గాయాలయ్యాయి వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం ఉదయం షిఫ్టులో విధులు నిర్వహిస్తున్న లక్ష్మీపురం చెందిన కొమురయ్య ఎన్టిపిసి రామగుండం అన్నపూర్ణ కాలనీకి చెందిన అంకూస్ స్టేజ్ టు నాలుగో యూనిట్లో టర్బైన్ వద్ద విధులు చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా ఆయిల్ పైప్ లైన్ లీకేజీ కావడం జరిగింది. ఈ క్రమంలో వేడి ఆయిల్ కాంట్రాక్ట్ కార్మికులయ్య పడటంతో గాయాలయ్యాయి. వెంటనే తోటి కార్మికులు చికిత్స నిమిత్తం పర్మినెంట్ టౌన్షిప్ ధన్వంతరి ఆసుపత్రి తరలించారు కొమురయ్యకు గాయాలు ఎక్కువ కావడంతో మిలియన్ వైద్య చికిత్స కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు ప్రమాద స్థలాన్ని ఎన్టిపిసి అధికారులు సందర్శించారు. ప్రమాద ఘటనపై విచారణ చేస్తున్నట్లు సమాచారం.

# హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

హైదరాబాద్‌లోని పలుచోట్ల వర్షం భారీ వర్షం కురిసింది. మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, తిరుమలగిరి, బేగంపేట, అల్వాల్, సైదాబాద్, సంతోష్‌నగర్, చాదర్‌ఘాట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడా, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డలో వర్షం పడుతోంది. దీంతో పలుచోట్ల రహదారులపై నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. చాలాచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి తీవ్రమైన ఎండ ఉండగా వాతావరణం ఒక్కసారిగా మారి భారీ వర్షం పడింది. వర్షం ధాటికి లోతట్టు ప్రాంతాలతో పాటు రహదారులు జలమయమవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాతబస్తీతో పాటు శివారు ప్రాంతాల్లో భారీ వర్షం కురియడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా వర్షం పడింది. వర్షం ధాటికి కరెంట్ సరఫరా నిలిచిపోయింది. మ్యాన్‌హోళ్లు పొంగిపోర్లుతుండటంతో జీహెచ్‌ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షం దంచికొట్టింది. ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షం పడుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్, నెల్లికుదురు, ఇనుగుర్తి, బయ్యారం, డోర్నకల్, మరిపెడ, నర్సంపేట, నర్సింహులపేటలో భారీ వర్షం కురుస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం మేఘావృతమైంది. భారీ వర్షం కురుస్తోండటంతో ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్, కోదాడ, నల్లబండగూడెం, హుజూర్‌నగర్, చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతోంది. సూర్యాపేట జిల్లాలోని నల్లబండగూడెం సమీపంలో ఓ చెట్టు కింద మేకల మందపై పిడుగు పడటంతో 39 మేకలు మృతిచెందాయి. అయితే మరో ఐదు రోజులు భారీ వర్షసూచన ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గురువారం కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు వరంగల్, సూర్యాపేట జిల్లాల్లో వర్షం కురుస్తోంది. నర్సంపేట, ఖానాపురం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు